సోమవారం 07-10-2024

# ముందడుగు దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 478 పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచేయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com

## 90 రోజుల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం

### నేను చెప్పినట్టే కేసీఆర్ ఉద్యోగం పోయింది

### 'కొలువుల పండుగ' కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

ముందడుగు హైదరాబాద్:



తెలంగాణ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని, "ఇంజనీర్ల కృషి గొప్పతనం ఈ సమాజానికి చాలా అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన 'కొలువుల పండుగ' కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన 1,635 మందికి నియామక పత్రాలు అందజేశారు. వివిధ శాఖల్లో ఉద్యోగాలు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 360 కి.మీ రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్స్ మీ చేతుల మీదుగా నిర్మాణం కాబోతున్నాయి. ఎయిర్‌పోర్టుకు కూతవేటు దూరంలో ఫ్యూచర్ సిటీ, ఫార్మాసిటీ నిర్మాణం కాబోతున్నాయి. 55 కి.మీ మూసీ రివర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పూర్తి చేసి దేశానికి ఆదర్శంగా

మిగతా 2లో



## పాత ప్రసంగాలే చేస్తున్న ప్రధాని మోడీ

### మేకిన్ ఇండియా విఫలమయింది
### ప్రస్తుతం నిత్యావసరాల ధరలు పెరిగాయి
### మోడీపై మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు

ముందడుగు జాతీయం:

ప్రధాని ఎప్పుడూ పాత ప్రసంగాలే చేస్తున్నారని.. మళ్లీ మళ్లీ వాటినే పునరావృతం చేసినా దేశ ఆర్థిక వ్యవస్థలో బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చలేరన్నారని ప్రధాని నరేంద్ర మోడీపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు

మిగతా 2లో



కోచింగ్ సెంటర్‌కు వెళ్లి శవమై కనిపించిన బాలిక

మిగతా 2లో



కుష్మాండదుర్గ అలంకారం రూపంలో విహరించిన భ్రమరాంబ అమ్మవారు

మిగతా 3లో



రాష్ట్రాన్ని వణికిస్తున్న తోడేలు మృతి

మిగతా 3లో

## అణ్వాయుధాల కన్న ఏఐ వల్లే ప్రమాదాలు

### ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది కీలకమైన అంశం
### విదేశాంగ మంత్రి జైశంకర్ ఆందోళన



ముందడుగు జాతీయం:

అణ్వాయుధాల కన్న ఏఐ వల్లే ప్రమాదాలు ఎక్కువని విదేశాంగ మంత్రి జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. కౌటిల్య ఎకనామిక్ సదస్సులో పాల్గొన్న ఆయన ఏఐ వల్ల ఉత్పన్నమయ్యే ప్రమాదాల గురించి హెచ్చరించారు.

మిగతా 2లో



## చెన్నై మెరీనా బీచ్‌లో తొక్కిసలాట

### తొక్కిసలాటలో నలుగురి మృతి

ముందడుగు తమిళనాడు:

భారత వైమానిక దళం ఆధ్వర్యంలో తమిళనాడులోని చెన్నై మెరీనా బీచ్‌లో విషాదం చోటు చేసుకుంది. ఆదివారం ప్రారంభించిన 'మెగా ఎయిర్ షో'ను వీక్షించేందుకు లక్షలాది సందర్శకులు పోటెత్తారు. తిరుగు ప్రయాణంలో ఎక్కడికక్కడ రద్దీ ఏర్పడటంతో వారంతా తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. ఈ క్రమంలోనే జరిగిన తొక్కిసలాటలో నలుగురు మృతి చెందగా, అనేక మంది గాయపడినట్లు సమాచారం. తీవ్ర రద్దీ, ఉక్కపోతతో దాదాపు 230 మంది సొమ్మసిల్లి పడిపోయారు. ఎయిర్ షోకు దాదాపు 10 లక్షలమంది హాజరైనట్లు అంచనా వేశారు.

మిగతా 2లో



సేవా, అందం, వైద్యం @స్విగ్గ

మిగతా 5లో

ముందడుగు
సోమవారం,
07-10-2024,
హైదరాబాద్

# 90 రోజుల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం

(మొదటి పేజీ తరువాయి)

నిలబెడతాం. మార్పు రావాలి, కాంగ్రెస్ గెలవాలన్న ఆలోచనతో ఆనాడు నేను చేపట్టిన 'విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్'కు మీరంతా మద్దతిచ్చారు. కేసీఆర్, ఆయన కుటుంబంలోని వారి ఉద్యోగాలు పోతేనే పేదలకు ఉద్యోగాలు వస్తాయని ఆనాడు చెప్పాను. నేను చెప్పినట్టే కేసీఆర్ ఉద్యోగం పోయింది.. ఇప్పుడు పేదలకు ఉద్యోగాలు వస్తున్నాయి. కొన్ని సంవత్సరాల నుంచి నియామకాలు జరగక, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక, లక్షలాది మంది నిరుద్యోగ యువకులు నిరాశచెందారు. మా మంత్రి వర్గం ఆలోచన చేసి సంవత్సరాల కొద్దీ వాయిదా పడుతున్న ప్రభుత్వ ఉద్యోగాలకు పరిష్కారం చూపించింది. 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చి వారి తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం చూసే విధంగా చేశాం. ఈనెల 9న సాయంత్రం 4గంటలకు ఎల్బీ స్టేడియంలో 11,063 టీచర్ల ఉద్యోగ నియామక పత్రాలు అందించబోతున్నామని తెలిపారు.

# పాత ప్రసంగాలే చేస్తున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు గుప్పించారు. మేకిన్ ఇండియా విఫలమైందన్న ఖర్గే.. ప్రజలపై గృహ రుణాల భారం, ధరల పెరుగుదల, తయారీ రంగంలోని సమస్యలను లేవనెత్తారు.

"మోడీ ఆర్థిక నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థకు శాపంగా మారాయి. మోడీజీ.. మీరు పాత ప్రసంగాలనే పునరావృతం చేయడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థలో భాజపా ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చలేరు. 201314 నుంచి నేటి వరకు గృహ సంబంధిత ఖర్చులు 241 శాతం పెరిగాయి. జీడీపీలో గృహ రుణం ఎన్నడూ లేని విధంగా పెరిగింది. కొవిడ్ సమయం నుంచి ప్రజలకు ఆదాయం కంటే ఖర్చు రెట్టింపైంది" అని ఖర్గే 'ఎక్స్'లో పేర్కొన్నారు.

"గతేడాదితో పోలిస్తే.. ప్రస్తుతం నిత్యావసరాల ధరలు పెరిగాయి. ధరల పెరుగుదల భాజపా తీసుకున్న నిర్ణయం. అసంఘటిత రంగాన్ని నాశనం చేయడంతోనే ఈ పరిస్థితి దాపురించింది. యూపీఏ హయాంలో పెరిగిన భారత్ ఎగుమతుల లాభాలను మీ విధానాలతో విస్మరించడం వల్లే 10ఏళ్లలో మేకిన్ ఇండియా ఘోరంగా విఫలమైంది" అంటూ మండిపడ్డారు. మరోవైపు, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ.. భాజపా ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు.

# అణ్వాయుధాల కన్న ఏఐ వల్లే ప్రమాదాలు

(మొదటి పేజీ తరువాయి)

రాబోయే దశాబ్ది కాలంలో ఇది ప్రపంచాన్ని తీవ్ర ప్రభావితం చేస్తుందన్నారు. ప్రపంచ వ్యవహారాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది కీలకమైన అంశం. ఒకప్పుడు అణ్వాయుధాల్లానే.. ప్రస్తుతం ఇది కూడా చాలా ప్రమాదకరం. దీన్నుంచి సంభవించే పరిణామాలను ఎదుర్కోవడానికి అన్ని దేశాలూ సిద్ధంగా ఉండాలి" అని జైశంకర్ అన్నారు. రానున్న కాలంలో ఏఐ ప్రభావం అధికంగా ఉండనుందన్నారు. ప్రపంచీకరణ గురించి మాట్లాడిన ఆయన.. రాబోయే రోజుల్లో ప్రపంచీకరణ అనేది ఆయుధంగా మారొచ్చని, దీనిపట్ల ప్రపంచ దేశాలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఐక్యరాజ్య సమితి గురించి అడిగిన ప్రశ్నలకు కేంద్ర మంత్రి సమాధానమిస్తూ.. "ఇది ఆర్థికపరమైన సమావేశం. అందువల్ల బిజినెస్ మాటల్లోనే వివరిస్తా. ఐరాస పాత వ్యాపారంలా మారింది. దాని పరిధి చాలా ఉన్నప్పటికీ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మార్పులు జరగడంలేదు. బిజినెస్ ప్రపంచంలో స్టార్టప్‌ల మాదిరిగా ఐరాస కూడా ముందుకు సాగాల్సి ఉంది" అని అభిప్రాయపడ్డారు.

# కోచింగ్ సెంటర్‌కు వెళ్లి శవమై కనిపించిన బాలిక

## పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మరో ఘటన

### ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ



ముందడుగు పశ్చిమబెంగాల్:

పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఓ బాలికపై జరిగిన దారుణం రాష్ట్రంలో కలకలం రేపుతోంది. కోచింగ్ సెంటర్‌కు వెళ్లి అదృశ్యమైన బాలిక.. శవమై కనిపించింది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. నిందితుడిపై పోక్సో యాక్ట్ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. నేరస్థుడికి మరణ శిక్షను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

"నేరానికి కులం, రంగు, ప్రాంతం అనే తేడా లేదు. నిందితుడిపై తక్షణమే పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించాను. నేరస్థుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మూడు నెలల్లోగా అతడికి మరణ శిక్ష అమలు చేయాలని కోరుతున్నా" అని దీదీ పేర్కొన్నారు. అత్యాచార కేసుల్లో మీడియా ట్రయల్స్‌పై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆమె.. దర్యాప్తునకు ఆటంకం కలిగిస్తాయన్నారు. బెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాస్ జిల్లాకు చెందిన బాలిక కోచింగ్ క్లాస్‌కు హాజరయ్యేందుకు ఇంటి నుంచి బయలుదేరింది. చీకటి పడుతున్నా బిడ్డ ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు. పోలీసులను ఆశ్రయించారు. మరుసటి రోజే ఒంటినిండా గాయాలతో ఆమె మృతదేహం పొలంలో లభ్యమైంది. ఈ ఘటన ఆ గ్రామస్థుల్లో ఆగ్రహం రేకెత్తించింది. కర్రలతో పోలీస్ స్టేషన్‌పై దాడి చేశారు. అవుట్ పోస్ట్‌కు నిప్పుపెట్టారు. దీంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు భద్రతా బృందాలను మోహరించారు.

# చెన్నై మెరీనా బీచ్‌లో తొక్కిసలాట

## తొక్కిసలాటలో నలుగురి మృతి

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం ఒంటిగంటకే ప్రదర్శన ముగిసినప్పటికీ.. సాయంత్రం వరకు ట్రాఫిక్ కొనసాగింది. క్షతగాత్రులను అంబులెన్స్‌ల ద్వారా ఆసుపత్రులకు తరలించేందుకూ ఇబ్బంది ఎదురైంది. చెన్నైనుంచే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజలు భారీగా తరలిరావడంతో.. మెరీనా బీచ్ సమీపంలోని లైట్‌హౌస్ మెట్రో స్టేషన్, వెళచ్చేరి వద్ద ఉన్న ఎంఆర్టీఎస్ రైల్వేస్టేషన్‌లు కిక్కిరిసిపోయాయి. షో ముగిసిన అనంతరం తిరుగు ప్రయాణం కోసం వేలాది మంది ఒక్కసారిగా స్టేషన్‌లకు చేరుకోవడంతో.. ప్లాట్‌ఫాంలపై నిలబడేందుకూ వీల్లేని పరిస్థితి ఏర్పడింది. అన్నా స్క్వేర్‌లోని బస్‌స్టాప్‌కు సందర్శకులు పోటెత్తారు.




# నిరాశ్రయులు, అనాథలకు ఔషధాలు పంపిణీ

ముందడుగు హైదరాబాద్:

హైదరాబాద్ నగరంలో ఫుట్పాత్ మీద జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, సంచారజాతులవారిలో వివిధ రుగ్మతులతో ఇబ్బంది పడుతున్న వారికీ స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఔషధాలు అందించి, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేసారు. ప్రమాదాలబారిన పడివారికి ప్రాథమిక చికిత్సను చేసి అవసరం అయినా ఔషధాలను అందించారు. ప్రభుత్వం మానవతా దృక్పధంతో స్పందించి ప్రత్యేక చొరవ తీసుకోని మొబైల్ వైద్య శాలను ఏర్పాటు చేసి అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతులవారికి ఆరోగ్య సేవలను అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని సభ్యులు పి. సాయితేజ పాల్గొన్నారు.

ముందడుగు
సోమవారం, 07-10-2024, హైదరాబాద్

# హైదరాబాద్‌లో ఫెమినా ఫ్లాంట్ స్టూడియో సెలూన్, సికారా క్లినిక్ ప్రారంభం



ముందడుగు హైదరాబాద్:

మహిళలను అందమైన మగువలుగా తీర్చిదిద్దేందుకు అధునాతన డెర్మటాలజీ, సౌందర్యం మరియు వెల్‌నెస్ చికిత్సలకు ప్రధాన గమ్యస్థానమైన ఫెమినా ఫ్లాంట్ స్టూడియో సెలూన్, సికారా క్లినిక్‌లు సంయుక్తంగా అదివారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని తమ ఫ్లాగ్‌షిప్ స్టోర్‌లో సిటీ సోషలైట్‌లతో పోస్ట్ ప్రారంభ వేడుకలను నిర్వహించారు. సికారా క్లినిక్స్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ మరియు ఫెమినా ఫ్లాంట్ సౌత్ ఇండియా మాస్టర్ ఫ్రాంఛైజర్ శిరీష ఆలపాటి, సికారా క్లినిక్‌ల సహ వ్యవస్థాపకుడు మరియు సిఈఓ రాఘవేందర్ రెడ్డి కల్లెంతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిరీష ఆలపాటి మాట్లాడుతూ ఒక ఎన్ఆర్ఐగా, నేను ఇప్పుడే భారతదేశానికి కొత్త ప్రాజెక్ట్‌తో ముందుకు వచ్చాము. ఫెమినా ఫ్లాంట్ స్టూడియో సెలూన్, సికారా క్లినిక్‌ల ఫ్లాగ్‌షిప్ స్టోర్. ఫెమినా ఫ్లాంట్ అన్ని సెలూన్‌లను అందిస్తుంది. ప్రతి రాష్ట్ర రాజధానిలో ఇలాంటి ఫ్లాగ్‌షిప్ స్టోర్‌లను ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నాము. దీనిని పాన్‌ఇండియాగా మార్చాము. దేశవ్యాప్తంగా 300 స్టోర్‌ల లక్ష్యంతో రూపొందించిన ప్రాజెక్ట్‌లో మా ఖాతాదారులకు వ్యక్తిగతీకరించిన సంరక్షణను అందించడానికి కాస్మోటాలజిస్టులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉన్నారు.

## కుష్మాండదుర్గ అలంకారం రూపంలో
# విహరించిన భ్రమరాంబ అమ్మవారు



ముందడుగు హైదరాబాద్:

దసరా మహోత్సవాలలో భాగంగా నాల్గవ రోజైన ఆదివారం ఉదయం అమ్మవారికి ప్రాతకాల పూజలు, విశ్లేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు, ఇహదుస్థానాలు, పారాయణలు, సూర్య నమస్కారములు, చండీహోమం, పంచాక్షరి, భ్రామరి, బాలా జపానుష్టానములు, చండీపారాయణ, చతుర్వేద పారాయణలు, కుమారీపూజలు జరిపించబడ్డాయి. అదేవిధంగా రుద్రహోమం, రుద్రయాగాంగ జపములు, రుద్ర పారాయణలు జరిపించబడ్డాయి. అదేవిధంగా ఈ సాయంకాలం జపములు, పారాయణలు, నవావరణర్చిన, కుంకుమార్చన, చండీ హోమం జరిపించబడుతాయి.ఆదివారం రాత్రి 9.00 గంటల నుండి కాళరాత్రిపూజ, అమ్మవారి ఆస్థాన సేవ, సువాసినీపూజలు జరిగాయి.


## సనాతన ధర్మంపై పలు భాషల్లో
# పాన్ ఇండియా మూవీ
## బండి సంజయ్‌ను కలిసిన చిత్ర బృందం



ముందడుగు హైదరాబాద్:

కె.కె. పిక్చర్స్ బ్యానర్ లో కాశెట్టి కుమార్ నిర్మాతగా యం.వీ. సతీష్ కుమార్ దర్శకత్వంలో ప్రొడక్షన్ నెం 1 చిత్రం తెలుగు, హిందీ తమిళ్ మలయాళం కన్నడ భాషల్లో పాన్ ఇండియా మూవీగా తెరకెక్కుతుంది. ఈ సందర్భంగా అదివారం కరీంనగర్లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని మర్యాద పూర్వకంగా చిత్ర యూనిట్ సభ్యులు కలిసారు. ప్రస్తుత నిర్మాణంలో ఉన్న ఈ చిత్రం విశేషాలు నేటి ఆడపిల్లలపై జరిగే అత్యాచారాలను ఎలా ఆపాలి, ధర్మాన్ని ఎలా రక్షించాలి, సనాతన ధర్మంపై జరుగుతున్న దాడులను ఏలా అరికట్టాలి అనే విషయాలను దర్శకుడు యం.వీ. సతీష్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత డా.. కాశెట్టి కుమార్, దర్శకుడు యం.వీ. సతీష్ కుమార్, మీసాల చంద్రయ్య, బలమూరి సత్యనారాయణ, నటుడు అంతన్నాగారి రాజేందర్, శిఖ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని వణికిస్తున్న
# తోడేలు మృతి
## వేటాడేందుకు వచ్చిన తోడేలును చంపిన గ్రామస్థులు



ముందడుగు ఉత్తరప్రదేశ్:

ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని వణికిస్తున్న తోడేలును ఎట్టకేలకు గ్రామస్థులు మట్టుపెట్టారు. తమాచ్‌పుర్ గ్రామంలో ఈ ఘటన శనివారం చోటు చేసుకుంది. మేకను వేటాడేందుకు వచ్చిన తోడేలును గ్రామస్థులు కొట్టి చంపినట్లు అధికారులు పేర్కొన్నారు. చాలా రోజులుగా మా డిపార్ట్‌మెంట్ బృందాలు ఈ చివరి తోడేలును పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఓ గ్రామంలో జంతువు కళేబరం పడి ఉందని సమాచారం అందింది. ఘటనా స్థలంలో మృతి చెందిన తోడేలు కనిపించింది. దాని శరీరంపై గాయాలున్నాయి. గ్రామస్థులే దాన్ని చంపి ఉంటారని అనుమానిస్తున్నాం' అని అటవీశాఖాధికారి వెల్లడించారు.

మహసి ప్రాంతంలో మార్చి నుంచి తోడేళ్లు వరుసగా మనుషులపై దాడులు చేస్తున్నాయి. వీటిల్లో ఇప్పటివరకు తొమ్మిది మంది మృతి చెందగా.. 40 మందికిపైగా గాయపడ్డారు. మొత్తం ఆరు తోడేళ్ల గుంపు సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. దీంతో 'ఆపరేషన్ భేడియా'ను ప్రారంభించారు.




# సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో మోసం

(ముందడుగు, హైదరాబాద్)

సాఫ్ట్‌వేర్ సంస్థల్లో బ్యాక్‌డోర్ ద్వారా ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నిరుద్యోగుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసి, మోసగించిన ఘటనపై మధురానగర్ పీఎస్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. గుంటూరుకు చెందిన లక్ష్మీ కోటేశ్వరమ్మ మధురానగర్‌లోని ఓ హాస్టల్లో ఉంటూ.. జాబ్ సెర్చింగ్ చేస్తున్నది. ఈ క్రమంలో ఆమెకు స్నేహితుడైన శివకృష్ణ ద్వారా గచ్చిబౌలిలోని ఆరెంజ్ వీజీ హాస్టల్‌లో ఉండే వెంకటేశ్ పరిచయమయ్యాడు. తాను సాఫ్ట్‌వేర్ సంస్థల్లో బ్యాక్‌డోర్ ద్వారా ఉద్యోగాలు ఇప్పిస్తానని వెంకటేశ్ నమ్మబలికాడు. అందుకు ఒక్కొక్కరు రూ.2 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. అతడి మాటలు నమ్మిన ఆమె ఆన్‌లైన్ ద్వారా రూ.50 వేలు ట్రాన్స్‌ఫర్ చేసింది. ఆమెతో పాటు ఆమె స్నేహితులు దాదాపు 20 మంది నుంచి కూడా రూ.3.3 లక్షలు వెంకటేశ్, అతడి సోదరుడు నిఖిల్ ఖాతాల్లోకి బదిలీ చేయించుకున్నారు. కొద్ది రోజుల తర్వాత వారికి ఉద్యోగాలు ఇస్తున్నట్లు అపాయింట్‌మెంట్ లెటర్లు పంపారు. ఆన్‌లైన్ ద్వారా పరీక్షలు రాయాల్సి ఉంటుందని చెప్పి.. ఓయో హోటల్‌కు తీసుకెళ్లి పరీక్షలు నిర్వహించాడు. ఆ తర్వాత బాధితులు కంపెనీ వెబ్‌సైట్‌ను పరిశీలించగా.. ఈ పరీక్షలన్నీ మోసమని తేలింది. దీంతో బాధితులు తీసుకున్న డబ్బు ఇవ్వాలని పట్టుబట్టారు. ఎంతకీ డబ్బులు ఇవ్వకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ముందడుగు
సోమవారం,
07-10-2024,
హైదరాబాద్



# ప్రపంచంలోనే అతిపెద్ద అపార్ట్‌మెంట్

## ఇందులో 20 వేల మంది నివాసం

## చైనాలోని కియాన్‌జియాంగ్ నగరంలో ఉంది

**ముందడుగు జాతీయం:**

ప్రపంచంలోనే అతిపెద్ద అపార్ట్‌మెంట్ చైనాలోని కియాన్‌జియాంగ్ సెంచరీ నగరంలో ఉంది. 675 అడుగుల ఎత్తైన ఈ బహుళ అంతస్తుల భవనం చైనాలోనే అద్భుత కట్టడంగా నిలుస్తోంది. 39 అంతస్తులతో 'ఎస్' ఆకారంలో ఉన్న ఈ నిర్మాణం విస్తీర్ణం 14 లక్షల చదరపు మీటర్లు. గరిష్ఠంగా 30 వేల మంది నివసించేందుకు వీలుగా దీన్ని నిర్మించారు. ఇంత భారీ నివాసమైనప్పటికీ వసతులకు మాత్రం ఎటువంటి కొదవ లేదట. ఎలాంటి అవసరం వచ్చినా ఆ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లనవసరం లేదు. షాపింగ్ మాల్స్, రెస్టారంట్లు, స్కూళ్లు, ఆసుపత్రులు, వినోద కార్యక్రమాలు.. ఇలా సకల సౌకర్యాలు అక్కడే ఉన్నాయి. ఫిట్‌నెస్ సెంటర్లు, ఫుడ్ కోర్టులు, స్విమ్మింగ్ పూల్స్, నిత్యవసర దుకాణాలు, సెలూన్లతోపాటు ఎంతో ఆహ్లాదకరమైన పార్కులు కూడా ఉండటం విశేషం. ఇప్పటికే 20 వేల మంది నివాసం ఉంటుండగా.. మరో 10 వేల మందికి సరిపడా ఏర్పాట్లు ఉన్నాయి. విస్తీర్ణాన్ని బట్టి ఇక్కడ రూ.18 వేల నుంచి రూ.50 వేల వరకు అద్దె ఉన్నట్లు స్థానిక మీడియా పేర్కొంది.

రీజెంట్ ఇంటర్నేషనల్ పేరుతో ఉన్న ఈ భవనం 2013లోనే ప్రారంభమైనప్పటికీ.. దీనికి సంబంధించిన వీడియో ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వేలాది మంది ఒకేచోట నివసించే విధంగా చేపట్టిన ఈ అత్యాధునిక భవన నిర్మాణం అద్భుతమని, ఆర్కిటెక్టుల ప్రతిభకు నిదర్శనమంటూ పలువురు యూజర్లు స్పందిస్తున్నారు. ఇది నిజంగా నమ్మశక్యంగా లేదని కొందరు పేర్కొన్నారు. అయితే, భూకంపాల సమయంలో ఏమైనా ప్రమాదం జరిగితే రెస్క్యూ సిబ్బందికి సవాలేనని మరో యూజర్ అభిప్రాయపడ్డాడు.

## రామప్ప జూనియర్ కళాశాల కరస్పాండెంట్‌కు

# జాతీయ ప్రతిభా పురస్కారం

**ముందడుగు వరంగల్:**



రామప్ప జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సెక్రటరీ ఐలీ కర్ణాకర్ ను 2024 సంవత్సరానికిగాను డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఎస్ పి ఎల్ టి ఓ ( దక్షిణ రాష్ట్రాల ప్రైవేటు లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ )గౌరవాధ్యక్షులు డాక్టర్ కె ఎస్ లక్ష్మణరావు, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాగయ్య శనివారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలలో అత్యంత ప్రతిభవంతులైన వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిలో తనను ఎంపిక చేయడం ఆనందంగా ఉందని, విద్యారంగంలో వినూత్న రీతిలో కృషి చేస్తున్నందుకు గాను, సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుంటున్నందుకు ఈ సత్కారం అందుకొని ఉన్నానని మీడియాకు తెలిపారు. ఈనెల 20వ తేదీన గుంటూరులో జరిగే కార్యక్రమంలో నేషనల్ ప్రతిభా పురస్కార్ అవార్డును అందుకుంటున్నట్లు ఐలి కరుణాకర్ గౌడ్ తెలిపారు.

## ముందడుగు సెల్ఫీ కాంటెస్ట్

# బతుకమ్మ చిత్రాలు...

ముందడుగు తెలంగాణ: ముందడుగు పౌండేషన్, సేవ్ ద గర్ల్ చైల్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేను- నా బతుకమ్మతో సెల్ఫీ కాంటెస్ట్ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన మహిళల బతుకమ్మ చిత్రాలు.. మీరు మీ బతుకమ్మతో సెల్ఫీ పంపాలనుకుంటే 9491114616 నంబర్ కు వాట్సప్ చేయగలరు. మీ ఫోటోను ముందడుగు పేపర్లో ప్రచురించడంతో పాటు ఎంపికైనా మొదటి ఐదుగురు విజేతలకు ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, చంచల్ గూడ జైలు సూపరిండెంటెంట్ శివకుమార్ చే బహుమతులు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.












ముందడుగు
సోమవారం, 07-10-2024, హైదరాబాద్



పెరిగిన వాతావరణం.. చుట్టుప్రక్కల ప్రజల సమస్యలు.. కనీస సదుపాయాల లేని దీనుల బాధలు.. వీరందరి కోసం ఏదో చేయాలి.. ప్రభుత్వాలు ప్రజల కోసం, పేదల కోసం ఎన్నో పథకాలు ప్రవేశ పెడుతున్నామని చెపుతారు.. కాని పథకాలు అర్హులైన పేదలకే దక్కితే ఇంకా పేదరికం ఎందుకు ఉంటుంది.. అందుకే ఏదో ఒకటి చేయాలి.. తమ వంతు బాధ్యతగా సమాజానికి, కనీస అవసరాలు లేని పేదల కోస చిన్న సహాయం చేసినా చాలు అనుకుంది. అందుకే కన్న తండ్రి చేసే సహాయ, సహకారాలను స్పూర్తిగా తీసుకొని సేవా రంగం వైపు అడుగులు వేసింది డా. పిడమర్తి స్నిగ్ధ.. ఆమె చేస్తున్న కార్యక్రమాలు, ఆమెను ముందుండి నడిపిస్తున్న వ్యక్తుల గురించి ముందడుగుతో చెప్పిన ముచ్చట్లు గురించి తెలుసుకుందాం..

# సేవా, అందం, వైద్యం @స్నిగ్ధ

## మహిళలు స్వతహాగా ఎదగాలి..

నా ఆలోచన అంతా పారిశ్రామిక వేత్త కావాలని

నన్ను ప్రోత్సాహించేది నా తల్లిదండ్రులే

ముందడుగుతో డా. స్నిగ్ధ చెప్పిన ముచ్చట్లు

ముందడుగు ప్రత్యేకం: అమ్మా, నాన్న ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులే.. వారి ఉద్యోగాలను సేవగా భావించే వారు. మేము ఇద్దరూ ఆడపిల్లలమైనా మమ్ముల సమాజ సేవకులుగానే పెంచారు. మనకు ఉన్నదాంట్లోనే మరొకరికి సాయం చేసే ఆలోచన ఉండాలనే స్పూర్తి మా నాన్న దగ్గరి నుంచి నేర్చుకున్నాను. అందుకే 2018 నుంచి సేవా కార్యక్రమాల్లో ముందడుగు వేశాను. మా స్వంత ప్రాంతమైన ఖమ్మం రూరల్ ప్రాంతాలలోని మహిళలకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ, కరోనా కరోనా సమయంలో పేదలకు నిత్యావసర సరుకులు, వ్యాధిపై అవగాహన, ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా 64మంది కరోనా వ్యాధిగ్రస్తులకు చికిత్స అందించడం జరిగింది. వాటితో పాటు యూత్ ఫర్ యాంటీ కరప్షన్, ముందడుగు పౌండేషన్, వీ ఫర్ ఉమెన్, హ్యూమన్ రైట్స్ ఉమెన్ ఎంఫవర్‌మెంట్ సెక్రటరీ సంస్థలలో క్రీయాశీలక పాత్ర పోషిస్తున్నాను.

### నా సేవకు వచ్చిన గుర్తింపు

నేను చేసిన సామాజిక సేవ కార్యక్రమాలకు గాను నాకు రాష్ట్రస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎన్నో అవార్డులు వరించాయి. ఫర్ పెక్ట్ ఉమెన్ అచీవర్స్ అవార్డు, సేవ్ ద గర్ల్ చైల్డ్, హ్యూమన్ రైట్స్, ఉమెన్ అచీవర్స్ అవార్డు, ఉమెన్ ఎంపవర్‌మెంట్ అవార్డు, బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు, వీ ఫర్ ఉమెన్ అవార్డు, టీచింగ్ ఎక్సలెన్స్ అవార్డు, హెల్త్ ద డిజాబిలిటీ పురస్కారం, ఐరన్ లేడీ సర్టిఫికేషన్, యూనిసెఫ్ పురస్కారం, ఎడ్యుకేషనల్ అవార్డు, క్లినికల్ కాస్మోటాలజిస్టు అవార్డు, పర్మనెంట్ మేకప్ అర్టిస్టు అవార్డ్..







### నా లక్ష్యం..

చదువుకోవాలని తపన ఉండి, ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమవుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు నా వంతు బాధ్యతగా సహాయ, సహకారాలు అందిస్తాను. పారిశ్రామిక రంగాల్లో ఎక్కువశాతం పురుషులు ఉంటున్నారు కాని నేను ఒక మహిళ పారిశ్రామిక వేత్తగా ఎదగాలని అనుకుంటున్నాను. ఎందుకంటే తనలాంటి వాళ్లను మరో వందమందిని తయారు చేసే అవకాశం నాకు కలుగుతోంది. అందమనేది అందరి సొంతం, కాని డబ్బున్న కొంతమంది మరింత అందంగా తయారు అయ్యే అవకాశం ఉంటుంది. కాని తాను చేస్తున్న వృత్తిలో కొన్ని పాఠశాలల్లో, మురికివాడల్లో పరిశుభ్రతపై, అందంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తాను. అందం మనేది ఆడవారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ వారిలో అభద్రతా భావాన్ని దూరం చేస్తోంది. బయటికి రాని ఎంతోమంది ఆడవాళ్ల సమస్యలకు నేను గొంతై వినిపిస్తాను.



### తల్లిదండ్రుల సహాకారం



ప్రతి పని, విజయం వెనుక తల్లిదండ్రుల సహాకారం ఉంది. నేను చేసే ప్రతి పనిని నాకన్నా ఎక్కువగా వారే నమ్ముతూ, అనునిత్యం ప్రోత్సాహిస్తూ ముందుకు నడిపిస్తున్నారు. మా డాడీ చిన్నప్పటి నుంచి యు ఆర్ ద మాస్టర్ ఆఫ్ ఓన్ లైఫ్ అనే మాటలు స్కూల్ జీవితం నుంచి చెపుతూ ఉండేవారు. నా జీవితంలో చాలా ఫెయిల్యూర్స్ ఉన్నాయి. ప్రతి ఫెయిల్యూర్ అనే మరింత ధృడంగా మార్చాయి. నేను ఓడిన ప్రతిసారి మా తల్లిదండ్రులు నన్ను వెన్నుతట్టి ప్రోత్సాహిస్తూ వెనక్కి తగ్గకుండా ముందుకు సాగేలా ధైర్యాన్ని నింపేవారు. తల్లిదండ్రుల సపోర్టుతోనే నేను దేశ, విదేశాలకు సైతం వెళుతూ ఎన్నో విజయాలు సాధిస్తూ వచ్చాను. నా ప్రతి యొక్క మానసిక పరిస్థితిని నా తల్లిదండ్రులకు చెప్పకునేలా నాతో ఒక స్నేహితుల్లా ఉన్నారు. నేను వెళ్లే ప్రతి కార్యక్రమానికి ఒక స్నేహితురాలిగా మా చెల్లి సహాకారం ఎల్లవేళలా ఉంటుంది.